సంచలన తెలుగు దినపత్రిక

PRGI : T/TG/2026/0126/4786/1242

# హంస కలం వార్త

HAMSA KALAM VARTA

తెలంగాణ-ఆంధ్రప్రదేశ్, సంపుటి-01, సంచిక-93, చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి, వెల : రూ.5/- శుక్రవారం 01-05-2026




## ఇక నుంచి నేను మంచివాడిగా ఉండబోను

- రైఫిల్ పట్టుకుని ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక!
- చర్చల విషయంలో ఇరాన్ సరిగ్గా వ్యవహరించడం లేదని విమర్శ
- అణు ఒప్పందం ఎలా చేసుకోవాలో వారికి తెలియడం లేదని వ్యాఖ్య
- ఈ విషయంలో వారు తెలివిగా వ్యవహరిస్తే బాగుంటుందన్న ట్రంప్



ఇక నుంచి తాను మంచివాడిగా ఉండనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొంటూ, తాను రైఫిల్ పట్టుకున్నట్లు ఉన్న ఫొటోను ట్రూత్ సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో ఆ దేశానికి ఆయన మరోసారి హెచ్చరిక జారీ చేశారు. చర్చల విషయంలో ఇరాన్ సరిగ్గా వ్యవహరించలేకపోతోందని విమర్శించారు. అణు ఒప్పందం ఎలా చేసుకోవాలో వారికి తెలియడం లేదని అన్నారు. ఈ విషయంలో వారు తెలివిగా వ్యవహరిస్తే బాగుంటుందని అన్నారు. ఇక మీదట తాను అంత మంచివాడిగా ఉండనని పేర్కొన్నారు. - మిగతా 2 లో

## రాయబారికి సమన్లు జారీ చేసిన యూకే ప్రభుత్వం


- ఇరాన్ ఎంబసీ పోస్టు రాయబారికి యూకే సమన్లు
- యుద్ధంలో శత్రువులకు తలొంచవద్దని ఇరాన్ పోస్టు
- దేశాన్ని శత్రువులకు అప్పగించే బదులు ప్రాణాలు అర్పిద్దామని పిలుపు
- ఇరాన్ ఎంబసీ చేసిన పోస్టు ఆందోళనకరమైనదనే అభిప్రాయాలు



యూకేలోని ఇరాన్ రాయబార కార్యాలయం, ఆ దేశంలో నివసిస్తున్న ఇరానీయులను ఉద్దేశించి చేసిన పోస్టు చర్చనీయాంశంగా మారింది. ఇరానీయులు దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధంగా - మిగతా 2 లో

## కవితకు 'టీఆర్ఎస్' షాక్

పార్టీ పేరును రిజిస్టర్ చేయవద్దని ఈసీకి లేఖ!



- ఈసీకి తెలంగాణ రాజ్య సమితి అధ్యక్షుడి లేఖ
- 2023లోనే తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్)ని రిజిస్టర్ చేయించినట్లు వెల్లడి
- టీఆర్ఎస్ పేరుతో మరో పార్టీని రిజిస్టర్ చేస్తే తనకు నష్టం జరుగుతుందని వెల్లడి

తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కవితకు తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షుడు - మిగతా 2 లో

## ఎన్నికల తర్వాత కుంభకర్ణ

రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు దానవీరశూరకర్ణ,



- రేవంత్ రెడ్డి తాను మారిన మనిషినని చెబుతున్నారన్న కేటీఆర్
- ఎన్నికల తర్వాత కుంభకర్ణుడయ్యాడు కాబట్టి ఆయన చెప్పింది నిజమేనని చురక
- ఈ దుర్మార్గపు పాలనను మరొక్క సంవత్సరం తట్టుకోవాలన్న కేటీఆర్

తాను మారిన మనిషినని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారని, అయితే ఆయన చెప్పినదాంట్లో నిజం ఉందని - మిగతా 2 లో

# తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం.!

- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు..
- తుమ్మిడి హెట్టి బ్యారేజ్ ని ఎంత ఎత్తున నిర్మించాలి..
- ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.
- సీఎం రేవంత్ రెడ్డి తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణంను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు





2లో

ఎంత ఎత్తు నిర్మిస్తే ఎంత నీటిని వినియోగించుకునే వీలుందని ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజ్

## ఎన్డీటీవీ ఎగ్జిట్ పోల్స్ సంచలనం

విజయ్ టీవీకే పార్టీకి 120 సీట్లు



- టీవీకేకు 120 సీట్ల వరకు ఛాన్స్
- డీఎంకే కూటమికి ఎన్డీటీవీ ఎగ్జిట్ పోల్స్ షాక్
- కింగ్ మేకర్‌గా మారనున్న నటుడు విజయ్
- సోమవారం వెలువడనున్న తుది ఫలితాలు

హోరాహోరీగా సాగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికార 'డీఎంకే' పార్టీనే మళ్లీ అధికారంలోకి రానున్నట్లు మెజారిటీ ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడించాయి. కానీ, ఎన్డీటీవీ-యాక్సిస్ మై ఇండియా సర్వే మాత్రం రాష్ట్రంలో పెను సంచలనం నమోదు కాబోతున్నట్లు వెల్లడించింది. ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన 'తమిళ వెట్రి - మిగతా 2 లో

# మమత కోటలో బీజేపీ పాగా వేస్తుందా?

- ఉత్కంఠగా రెండో విడత పోలింగ్
- పశ్చిమ బెంగాల్‌లో రెండో, చివరి విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభం
- తృణమూల్ కంచుకోట అయిన దక్షిణ బెంగాల్‌లోని 142 స్థానాలకు ఎన్నికలు
- భవానీపూర్‌లో సీఎం మమతా బెనర్జీపై బీజేపీ నేత సువేందు అధికారి పోటీ



2లో

పశ్చిమ బెంగాల్‌లో అత్యంత ఉత్కంఠభరితంగా సాగుతున్న రాజకీయ సమరం తుది అంకానికి చేరుకుంది. రాష్ట్రంలోని 294 అసెంబ్లీ స్థానాలకు గాను, రెండో, చివరి విడతలో

## బెంగాల్‌లో ముగిసిన చివరి దశ పోలింగ్

మే 4న ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ



- పశ్చిమ బెంగాల్‌లో ముగిసిన తుది విడత అసెంబ్లీ ఎన్నికలు
- సాయంత్రం 5 గంటల వరకు రికార్డు స్థాయిలో 89.90 శాతం ఓటింగ్ నమోదు
- వివిధ ప్రాంతాల్లో చెదురుమదురు ఘర్షణలు, పరస్పరం ఆరోపణలు
- మే 4న వెలువడనున్న ఎన్నికల ఫలితాలు
- మమతా బెనర్జీ, సువేందు అధికారి భవితవ్యంపై ఉత్కంఠ

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల 2026 తుది సమరం ముగిసింది. రాష్ట్రంలోని 142 నియోజకవర్గాలకు - మిగతా 2 లో

## వైసీపీ పాలనను విధ్వంసంతో పోలిక



- కష్టపడితే సాధారణ కార్యకర్తకు కూడా పొలిట్ బ్యూరోలో చోటు: నారా లోకేశ్
- నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు వెచ్చించినట్లు వెల్లడి
- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు పెరిగాయన్న మంత్రి

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయని కార్యకర్తల కష్టం వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామని - మిగతా 2 లో

## ఇంధనాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు



- స్టాక్ ఉంచుకుని 'నో స్టాక్' బోర్డులు పెట్టే బంకులపై కఠిన చర్యలకు మంత్రి ఆదేశాలు
- ఆక్వా, వరి రైతులకు ఇంధన కొరత రాకుండా చూడాలన్న మంత్రి
- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశాలు

ఇంధనాన్ని పక్కదారి పట్టిస్తూ, కృత్రిమ కొరత సృష్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని ఏపీ - మిగతా 2 లో

# డిసెంబర్ నాటికి అన్ని ప్రభుత్వ సేవలూ ఆన్‌లైన్

- ఆర్టీజీఎస్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష
- టెక్నాలజీ వినియోగంపై దిశానిర్దేశం
- కర్నూలు డ్రోన్ సిటీ తొలి దశ పనులను జూలై నాటికి పూర్తి చేయాలని ఆదేశం
- ప్రైవేట్ సీసీ కెమెరాల డేటాను కూడా ప్రభుత్వ వ్యవస్థతో అనుసంధానించాలని సూచన
- శాటిలైట్ సమాచారాన్ని ఆర్టీజీఎస్‌కు అనుసంధానించి వేగంగా స్పందించేలా చర్యలు




2లో

రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలు అందించే ప్రతీ సేవను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను

# ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలి

## రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా



మంచిర్యాల, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 30-26:** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలనీ రాష్ట విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులతో ప్రభుత్వ పాఠశాలలలో మౌళిక వసతుల కల్పన, అకడమిక్ ప్యానెల్ విజిట్, ప్రీ ప్రైమరీ పాఠశాలలో వసతుల కల్పన, అధార్/అపార్ పురోగతి, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణ పురోగతి, కస్తూరిబా గాంధి, ఆదర్శ పాఠశాలల ఎస్ ఎస్ సి, ఇంటర్ తప్పిన విద్యార్థులకు శిక్షణ, ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ఇతర పూర్తి సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో ఫలితాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని, గత ఫలితాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఆధార్/ఆపార్ నమోదు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినులకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని సూచించారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులలో 10వ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలలో అనుత్తీర్ణులైన వారికి సరైన శిక్షణ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా విద్యాశాఖ వారోత్సవాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సదుపాయాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని, వారోత్సవాలలో భాగంగా పాఠశాలల్లో అదనపు గదులు, మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే: ప్రస్తుత పరిస్థితులు ముందుకు తెచ్చిన సవాళ్లను ఎదుర్కోవటానికి కార్మికవర్గం సిద్ధం కావాలి!



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 30-26:** కార్మికవర్గ అంతర్జాతీయ సంఘీభావ దినం మేడే. ప్రపంచ వ్యాప్తంగా తీవ్రమైన అల్లకల్లోల పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఈ మేడేను జరుపుకుంటున్నాం. ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితులను గమనిస్తే అమెరికా అగ్రరాజ్యం యొక్క ఆధిపత్యం, ప్రభావము క్షీణిస్తూ ఉన్నాయనేది స్పష్టంగా కనిపిస్తున్నది. ఆ దేశంలో రాజకీయ సంక్షోభం తీవ్రమైంది. ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నది. ప్రజాస్వామ్యం, మానవహక్కులు, నియమ నిబంధనలతో కూడిన వ్యవస్థ లాంటి మాటల ముసుగులో ఇన్నాళ్లు తమ దోపిడీని, ఆధిపత్యాన్ని సాగించిన అమెరికా సంవత్సరకాలంగా ట్రంపు పాలనలో ఆ ముసుగులన్నింటిని తీసిపారేసింది. అన్ని దేశాలపై ఏకపక్షంగా వాణిజ్య పన్నులు విధిస్తూ పెద్దయెత్తున ఆర్థిక దోపిడీకి తెరలేపింది. మౌలికవనరులు సమృద్ధిగా ఉన్న దేశాల సంపదను దోచుకోవటానికి యుద్ధాలు సాగిస్తున్నది. ఆ దేశాలలో ప్రభుత్వాలను పడగొట్టి కొత్త ప్రభుత్వాల ఏర్పాటును ప్రేరేపిస్తున్నది. హత్యలకు పాల్పడుతున్నది. ఆయా దేశాల భూభాగాలను ఆక్రమించతానని బాహాటంగా ప్రకటిస్తూ ఉన్నది. ఈ విధానాలతో ప్రపంచదేశాలలో ఒకవైపు ఆభాసుపాలు అవుతూనే మరోవైపు ఇరాన్ మీద దురాక్రమణ యుద్ధం సాగిస్తున్నది. అయితే ఇరాన్ సాగిస్తున్న ప్రతిఘటనను ఎదుర్కోలేక నానాపాట్లు పడుతున్నది. అమెరికా తన మిత్ర దేశాలైన నాటో కూటమి వారిని కూడా బెదిరించడంతో వారి నుండి కూడా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నది. మరొకవైపున అమెరికా ఆధిపత్యవాద సామ్రాజ్యవాద దోపిడీ పెత్తనాలను ఎదుర్కోవటంలో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలతో కూడిన దక్షిణది ప్రపంచానికి (గ్లోబల్ సౌత్) చైనా సహాయసహకారాలు అందిస్తున్నది. దురాక్రమణ యుద్ధాలనుండి తమ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడంలో ఆయా దేశాలకు తోడ్పడుతున్నది. ప్రధాన సామ్రాజ్యవాద శక్తిగా ఉన్న అమెరికా పతనం మరింత వేగంగా జరుగుతున్న ఈ సమయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న అమెరికా అనుకూల విదేశాంగ విధానం మరింతగా బట్టబయలైంది. అమెరికా అడిగిన అన్ని రాయితీలకు అంగీకరించటం, అమెరికా సాగిస్తున్న దురాక్రమణ యుద్ధాల పట్ల మౌనంగా ఉండటం మొదలైనవన్నీ మోడీ ప్రభుత్వ విధానాలను బట్టబయలు చేశాయి. గ్లోబల్ సౌత్ నాయకుడినని పలికిన ప్రగల్భాలన్నీ ఉత్త మాటలేనని తేల్చి పారేశాయి. అంతేకాక మోడీ ప్రభుత్వం పొరుగు దేశాలపట్ల జాతీయోన్మాద, యుద్ధోన్మాదాలతో కూడిన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నది. ప్రజా పోరాటాలను అణచివేయటం అనేది మోడీ ప్రభుత్వ విధానాలలో అత్యంత ప్రధానమైనది. సైనిక, అర్థ సైనిక, సాయుధ పోలీసుల పాలన దేశంలోని అనేక ప్రాంతాలలో నిత్యకృత్యం అయిపోయింది. లేబర్ కోడ్స్ పేరుతో కార్మికుల హక్కులను మరింతగా హరించివేసే కొత్త కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చింది. అనేక రకాల నల్లచట్టాలతో ప్రజా ఉద్యమాలను అణచివేస్తున్నది. రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం నానాటికీ పెరిగిపోయి రాష్ట్రాల అధికారాలు నామమాత్రమై పోయాయి. ఆయా జాతుల పోరాటాలని కేంద్రం తీవ్రంగా అణచివేస్తున్నది. దేశంలో ప్రజలంతా రెండవ శ్రేణి పౌరులుగా జీవించుతుండగా మైనారిటీలు మూడవ శ్రేణి పౌరులుగా జీవించాల్సి వస్తున్నది. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాలను వ్యతిరేకిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ చెప్పుకుంటున్నప్పటికీ ఆచరణలో ఈ అభివృద్ధి నిరోధక ఆంతరంగిక, విదేశాంగ విధానాలను అనుసరించడంలో వారు మోడీ ప్రభుత్వంతో పోటీ పడుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే దీనికి ప్రత్యక్ష సాక్ష్యం. ఖమ్మం పట్టణంలో వెలుగుమట్లలోని పేదల ఇళ్లను కూల్చివేయటం, హైదరాబాద్ నగరంలో, పరిసరాల్లో హైడ్రా పేరుతో, మొత్తంగా తెలంగాణలో సాగిస్తున్న కూల్చివేతలు, వివిధ ప్రజా ఉద్యమాలను అణచివేయటం కాంగ్రెస్ ప్రభుత్వ ఫాసిస్టుపాలనకు ఉదాహరణలు. తమ సమస్యల పరిష్కారానికై ఆర్టీసీ కార్మికులు నిన్న మొన్ననే చేసిన సమ్మెను అణచివేయటానికి ప్రభుత్వం అనేక రకాల కుటిల ప్రయత్నాలు చేసింది. వెలుగుమట్లలో గ్రామీణ పేదల సంఘం కార్యకర్తలను, యూసిఐసిఆర్(ఎం-ఎల్) కార్యకర్తలను తప్పుడు ఆరోపణలతో అనేక కేసులలో ఇరికించి అరెస్టులు చేసి తీవ్ర నిర్బంధం కొనసాగిస్తున్నది. తమ కిరాయి మూకలతో అబద్ధాలు, కల్పిత కథలతో ఈ కామ్రేడ్స్ పై దుష్ప్రచారం సాగిస్తూ విప్లవోద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నది. గత రెండున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అలయన్స్ ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రజల సమస్యలను ఏపీ పరిష్కరించకుండా గత ప్రభుత్వ వైఫల్యాలనే ఏకరువు పెడుతున్నది. రాష్ట్రాభివృద్ధి పేరుతో కాలం గడుపుతూ ఉన్నది. ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ ప్రజా ఉద్యమాలపై తీవ్ర నిర్బంధాన్ని అమలు జరుపుతున్నది. ఈ పరిస్థితులలో భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం పోరాడటమే ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం. అంటే - భూస్వామ్య విధానం రద్దు కోసం, దున్నేవాడికే భూమి కోసం పోరాడటం; వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడే హక్కును డిమాండ్ చేయటం; అమెరికా అగ్రరాజ్యం, సామ్రాజ్యవాదం యొక్క ప్రభావంలేని స్వతంత్రమైనటువంటి విదేశాంగ విధానం కోసం పోరాడటం. ఈ పోరాటానికి నాయకత్వం వహించడానికి కార్మిక వర్గం సిద్ధం కావాలి. విప్లవ కార్మిక వర్గం యొక్క నిజమైన రాజకీయ ప్రతినిధులైన కమ్యూనిస్టు విప్లవకారుల వెనక సమీకృతులై కార్మికవర్గం తన ఈ బాధ్యతను నిర్వహించాలి.

మేడే: ప్రస్తుత పరిస్థితులు ముందుకు తెచ్చిన సవాళ్లను ఎదుర్కోవటానికి కార్మికవర్గం సిద్ధం కావాలి! కార్మికవర్గ అంతర్జాతీయ సంఘీభావ దినం మేడే. ప్రపంచ వ్యాప్తంగా తీవ్రమైన అల్లకల్లోల పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఈ మేడేను జరుపుకుంటున్నాం. ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితులను గమనిస్తే అమెరికా అగ్రరాజ్యం యొక్క ఆధిపత్యం, ప్రభావము క్షీణిస్తూ ఉన్నాయనేది స్పష్టంగా కనిపిస్తున్నది. ఆ దేశంలో రాజకీయ సంక్షోభం తీవ్రమైంది. ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నది. ప్రజాస్వామ్యం, మానవహక్కులు, నియమ నిబంధనలతో కూడిన వ్యవస్థ లాంటి మాటల ముసుగులో ఇన్నాళ్లు తమ దోపిడీని, ఆధిపత్యాన్ని సాగించిన అమెరికా సంవత్సరకాలంగా ట్రంపు పాలనలో ఆ ముసుగులన్నింటిని తీసిపారేసింది. అన్ని దేశాలపై ఏకపక్షంగా వాణిజ్య పన్నులు విధిస్తూ పెద్దయెత్తున ఆర్థిక దోపిడీకి తెరలేపింది. మౌలికవనరులు సమృద్ధిగా ఉన్న దేశాల సంపదను దోచుకోవటానికి యుద్ధాలు సాగిస్తున్నది. ఆ దేశాలలో ప్రభుత్వాలను పడగొట్టి కొత్త ప్రభుత్వాల ఏర్పాటును ప్రేరేపిస్తున్నది. హత్యలకు పాల్పడుతున్నది. ఆయా దేశాల భూభాగాలను ఆక్రమించతానని బాహాటంగా ప్రకటిస్తూ ఉన్నది. ఈ విధానాలతో ప్రపంచదేశాలలో ఒకవైపు ఆభాసుపాలు అవుతూనే మరోవైపు ఇరాన్ మీద దురాక్రమణ యుద్ధం సాగిస్తున్నది. అయితే ఇరాన్ సాగిస్తున్న ప్రతిఘటనను ఎదుర్కోలేక నానాపాట్లు పడుతున్నది. అమెరికా తన మిత్ర దేశాలైన నాటో కూటమి వారిని కూడా బెదిరించడంతో వారి నుండి కూడా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నది. మరొకవైపున అమెరికా ఆధిపత్యవాద సామ్రాజ్యవాద దోపిడీ పెత్తనాలను ఎదుర్కోవటంలో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలతో కూడిన దక్షిణది ప్రపంచానికి (గ్లోబల్ సౌత్) చైనా సహాయసహకారాలు అందిస్తున్నది. దురాక్రమణ యుద్ధాలనుండి తమ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడంలో ఆయా దేశాలకు తోడ్పడుతున్నది. ప్రధాన సామ్రాజ్యవాద శక్తిగా ఉన్న అమెరికా పతనం మరింత వేగంగా జరుగుతున్న ఈ సమయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న అమెరికా అనుకూల విదేశాంగ విధానం మరింతగా బట్టబయలైంది. అమెరికా అడిగిన అన్ని రాయితీలకు అంగీకరించటం, అమెరికా సాగిస్తున్న దురాక్రమణ యుద్ధాల పట్ల మౌనంగా ఉండటం మొదలైనవన్నీ మోడీ ప్రభుత్వ విధానాలను బట్టబయలు చేశాయి. గ్లోబల్ సౌత్ నాయకుడినని పలికిన ప్రగల్భాలన్నీ ఉత్త మాటలేనని తేల్చి పారేశాయి. అంతేకాక మోడీ ప్రభుత్వం పొరుగు దేశాలపట్ల జాతీయోన్మాద, యుద్ధోన్మాదాలతో కూడిన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నది. ప్రజా పోరాటాలను అణచివేయటం అనేది మోడీ ప్రభుత్వ విధానాలలో అత్యంత ప్రధానమైనది. సైనిక, అర్ధ సైనిక, సాయుధ పోలీసుల పాలన దేశంలోని అనేక ప్రాంతాలలో నిత్యకృత్యం అయిపోయింది. లేబర్ కోడ్స్ పేరుతో కార్మికుల హక్కులను మరింతగా హరించివేసే కొత్త కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చింది. అనేక రకాల నల్లచట్టాలతో ప్రజా ఉద్యమాలను అణచివేస్తున్నది. రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం నానాటికీ పెరిగిపోయి రాష్ట్రాల అధికారాలు నామమాత్రమై పోయాయి. ఆయా జాతుల పోరాటాలని కేంద్రం తీవ్రంగా అణచివేస్తున్నది. దేశంలో ప్రజలంతా రెండవ శ్రేణి పౌరులుగా జీవించుతుండగా మైనారిటీలు మూడవ శ్రేణి పౌరులుగా జీవించాల్సి వస్తున్నది. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాలను వ్యతిరేకిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ చెప్పుకుంటున్నప్పటికీ ఆచరణలో ఈ అభివృద్ధి నిరోధక ఆంతరంగిక, విదేశాంగ విధానాలను అనుసరించడంలో వారు మోడీ ప్రభుత్వంతో పోటీ పడుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే దీనికి ప్రత్యక్ష సాక్ష్యం. ఖమ్మం పట్టణంలో వెలుగుమట్లలోని పేదల ఇళ్లను కూల్చివేయటం, హైదరాబాద్ నగరంలో, పరిసరాల్లో హైడ్రా పేరుతో, మొత్తంగా తెలంగాణలో సాగిస్తున్న కూల్చివేతలు, వివిధ ప్రజా ఉద్యమాలను అణచివేయటం కాంగ్రెస్ ప్రభుత్వ ఫాసిస్టుపాలనకు ఉదాహరణలు. తమ సమస్యల పరిష్కారానికై ఆర్టీసీ కార్మికులు నిన్న మొన్ననే చేసిన సమ్మెను అణచివేయటానికి ప్రభుత్వం అనేక రకాల కుటిల ప్రయత్నాలు చేసింది. వెలుగుమట్లలో గ్రామీణ పేదల సంఘం కార్యకర్తలను, యూసిఐసిఆర్(ఎం-ఎల్) కార్యకర్తలను తప్పుడు ఆరోపణలతో అనేక కేసులలో ఇరికించి అరెస్టులు చేసి తీవ్ర నిర్బంధం కొనసాగిస్తున్నది. తమ కిరాయి మూకలతో అబద్ధాలు, కల్పిత కథలతో ఈ కామ్రేడ్స్ పై దుష్ప్రచారం సాగిస్తూ విప్లవోద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నది. గత రెండున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అలయన్స్ ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రజల సమస్యలను ఏపీ పరిష్కరించకుండా గత ప్రభుత్వ వైఫల్యాలనే ఏకరువు పెడుతున్నది. రాష్ట్రాభివృద్ధి పేరుతో కాలం గడుపుతూ ఉన్నది. ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ ప్రజా ఉద్యమాలపై తీవ్ర నిర్బంధాన్ని అమలు జరుపుతున్నది. ఈ పరిస్థితులలో భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం పోరాడటమే ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం. అంటే - భూస్వామ్య విధానం రద్దు కోసం, దున్నేవాడికే భూమి కోసం పోరాడటం; వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడే హక్కును డిమాండ్ చేయటం; అమెరికా అగ్రరాజ్యం, సామ్రాజ్యవాదం యొక్క ప్రభావంలేని స్వతంత్రమైనటువంటి విదేశాంగ విధానం కోసం పోరాడటం. ఈ పోరాటానికి నాయకత్వం వహించడానికి కార్మిక వర్గం సిద్ధం కావాలి. విప్లవ కార్మిక వర్గం యొక్క నిజమైన రాజకీయ ప్రతినిధులైన కమ్యూనిస్టు విప్లవకారుల వెనక సమీకృతులై కార్మికవర్గం తన ఈ బాధ్యతను నిర్వహించాలి. ఇల్లందుల శోభన్

## జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభించిన గ్రామ సర్పంచ్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 30-26:** సంగెం: సంగెం మండలం గవిచర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగ గ్రామ ఊర చెరువు లో రాగడిపూడిక తీయుటకు పని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ భాష పాక.సదయ్య ,గ్రామ కార్యదర్శి సునీత మరియు వార్డ్ మెంబర్ లు అచ్చ వర్ష,గూడ రమ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అచ్చ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ శీలం లింగమూర్తి ,ఉపాధి హామీ పని కల్పించాలని లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ అని ప్రారంభించడం జరిగింది. ఈ పనిలో జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరు పని కల్పించుకోవాలని గ్రామ సర్పంచ్ తెలియజేశారు ఎండ తీవ్రత వల్ల ఎవరికి ప్రాణ హాని కలగకుండా మెడికల్ కిట్లు అందుబాటులో ఉండాలని ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు అలాగే తాగు నీరు అందుబాటులో ఉండాలి.గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ కేంద్రాల్లో ఇంటి పన్ను,నల్ల పనుల వసూళ్లు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 30-26** /సంగెం: సంగెం మండలం కాపుల కనపర్తి గ్రామంలో వృద్ధాప్య పింఛన్లు అందించే పోస్టాఫీస్ కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటి పన్ను, నల్ల పన్ను వసూలు చేస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.పింఛన్ కోసం వచ్చిన వృద్ధుల వద్ద నుంచి పన్నులు వసూలు చేయడం సరైంది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధులకు ఇది భారంగా మారుతోందని తెలిపారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై గ్రామపంచాయతీ సిబ్బందిని వివరణ కోరగా కారోబార్ పెండ్యాల రాజు సమాధానం ఇస్తూ వాళ్లు రమ్మంటేనే అక్కడికి వెళ్లినట్లు పొంతన లేని, బాధ్యతరాహిత్య సమాధానాలు ఇచ్చారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 30-26** సంగెం: సంగెం మండలంలోని పల్లారుగూడ గ్రామంలో రైతులకు వ్యవసాయంపై శాస్త్రీయ అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో డా. ఎ. విజయ్ భాస్కర్,కోఆర్డినేటర్ టిఆర్వికె వరంగల్, డా. డి. వీరన్న, శాస్త్రవేత్త,ఎం. విజయ నిర్మల, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. జగదీశ్వర్, మండల వ్యవసాయ అధికారి, సంగెం మండలంలో ఉన్న గ్రామాలలో వ్యవసాయ లో పాల్గొని రైతులకు పలు వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు.ప్రత్యేకంగా యూరియా వినియోగం తగ్గింపు నేల ఆరోగ్య పరిరక్షణ పై రైతులకు సూచనలు అందించారు. అవసరం మేరకు మాత్రమే రసాయనాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించాల్సిన అవసరాన్ని మనపై ఉంది అన్నారు అలాగే పంటల మార్పిడి విధానం,సమతుల్య ఎరువుల వినియోగం, నీటి ఆదా పద్ధతులు గురించి సవివరంగా తెలియజేశారు.మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని అధిక ఆదాయం పొందే విత్తనాలను ఎంచుకోవాలనిసూచనలు చేశారు. వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు దృష్టి సాధించాలనిఅలాగే చీడపీడలను సమగ్ర పద్ధతుల ద్వారా నియంత్రించాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు వివరించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జి. సరోజన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వ్యవసాయ కళాశాల విద్యార్థులు రాకేష్,రమ్య,వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక అలాగే పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయానికి సంబంధించిన వివిధ అంశాలపై తమ సందేహాలను నివృత్తి తెలుసుకున్నారు.

# మొద్దులగూడెం పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

## విద్యార్థుల సన్మానించిన గ్రామ సర్పంచ్,పాఠశాల హెచ్ఎం,ఎఎపిసీ చైర్మన్...



కురవి **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 30-26:** పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మొద్దుల గూడెం విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు.ప్రథమ శ్రేణి,రడం వర్షిత్ (565) ,ద్వితీయ శ్రేణి చింతలపూడి వేదాక్షరి (554),రాసాల సింధూర కీర్తి (553) మార్కులు సాధించారు. ఇంకా 15 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారు.52 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై 52 మంది ఉత్తీర్ణులైయ్యారు.పాఠశాల100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.సత్యనారాయణ చారి ,ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్,ఉప సర్పంచ్ శ్రీధర్ గౌడ్,ఏఏపిసి చైర్మన్ కొత్త శారద, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను ఘనంగా శాలువాలతో సన్మానించి,అభినందించారు.

# ధర్మారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



జన్నారం **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 30-26:** మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం, ధర్మారం గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు. మత్స్య పారిశ్రామిక సహకార శాఖలో సీనియర్ కో ఆపరేటివ్ ఇన్స్పెక్టర్ వెట్టెం రాజేందర్ ఎన్నికలు అధికారిగా వ్యవహరించారు. గురువారం ధర్మారం గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోన్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా పందిరి నడిపి భీమయ్య, ఉపాధ్యక్షులుగా పందిరి నరసయ్య, కార్యదర్శిగా గా చిట్యాల భీమయ్య, మధ్య పరిశ్రమిక సహకార శాఖ సభ్యులుగా పందిరి లచ్చన్న, చిట్యాల పెద్ద భీమలింగు, గుమ్ముల చంద్రయ్య, పందిరి లింగయ్య, చిట్యాల భీమయ్య, పందిరి పెద్ద భీమయ్య, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# జన్నారం మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా పిట్ట రాజారావు నియామకం



జన్నారం **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 30-26:** భారతీయ జనతా పార్టీ జన్నారం మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా పిట్ట రాజారావు నియమితులయ్యారు. గురువారం నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రితేష్ రాథోడ్ నియామక పత్రాన్ని అందజేశారు. జన్నారం మండలంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటంలో రాజారావు చురుకైన పాత్ర పోషిస్తారని జిల్లా నాయకత్వం ఆకాంక్షించింది. జన్నారం మండలం ఎస్సి మోర్చా అధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్, మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు లకు, రాజారావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. రాజారావు నియామకం పట్ల మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# బుద్ధ జయంతిని జయప్రదం చేయండి

## నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ.



నిర్మల్ **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 30-26:** బుద్ధ ఉపసిక, ఉపాసకులకు, బాబాసాహెబ్ అంబేద్కర్ అనుయాయులారా బుద్ధ జయంతిని జయప్రదం చేయండి బుద్ధ ఉపాధిక ఉపాసకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి నిర్మల్ బుద్ధ విహార్ కమిటి, భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ బుద్ధ విహార్ సోఫినగర్ నందు తేదీ 1.5.2026 వైశాఖ పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడును. కావున బుద్ధ ఉపాసిక, ఉపాసకులు, బాబాసాహెబ్ అనుయాయులు ఉపస్థితులై కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు.

కార్యక్రమ వివరాలు
ఉదయం 10 గంటలకు
పంచ శీల ద్వాజరోహణ
ఉదయం 10:30 గంటలకు
వందన కార్యక్రమం
సాయంత్రం 7 గంటలకు భోజనాలు
రాత్రి 8 గంటలకు సభ కార్యక్రమం
కార్యక్రమ విశిష్ట వక్త
దిగంబర్ కాంబ్లే

సమతా సైనిక్ దళ్ సౌత్ ఇండియా అధ్యక్షులు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి మధుకర్ మునేశ్వర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈర్రోళ్ల పురుషోత్తం. దాసర్ల లక్ష్మణ్, తమ్మిశెట్టి శ్రీనివాస్, ఠాగూర్ రాజాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో నేడు 'కెరీర్ గైడెన్స్' సదస్సు



మెదక్ రూరల్ **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 30-26:** జిల్లా పరిపాలన యంత్రాంగం ఆధ్వర్యంలో రేపు (మే 1) ఉదయం 10 గంటలకు జిల్లా గ్రంథాలయంలో యువత కోసం 'కెరీర్ గైడెన్స్' కార్యక్రమం నిర్వహించనున్నారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' మరియు 'సే నో టు డ్రగ్స్' వారోత్సవాల్లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రంథాలయ సంస్థ సంయుక్తంగా దీనిని ఏర్పాటు చేశాయి. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఫ్యాకల్టీ ఈ సదస్సులో పాల్గొని గ్రూప్స్, పోలీస్, రైల్వే వంటి ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే విధానంపై అవగాహన కల్పిస్తారు. విద్యార్థులు అయోమయానికి గురికాకుండా సరైన లక్ష్యాన్ని ఎలా ఎంచుకోవాలో ఈ 2 గంటల సెషన్‌లో వివరించనున్నారు. జిల్లా యువత, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికా పూనన హేమ భార్గవి కోరారు

# గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో 140 మే డే కరపత్రాలు ఆవిష్కరణ




జన్నారం **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 30-26:** జన్నారం మండలం బస్టాండ్ సమీపంలో గ్రామీణ పేదల సంఘం నాయకులు గ్రామంలో 140వ మేడే కరపత్రాలను విడుదల చేశారు. గురువారం జన్నారం మండల బస్టాండ్ సమీపంలో గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ధారంగుల ఎల్లయ్య ఆధ్వర్యంలో నాయకులు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐరాపాలో జరిగిన పారిశ్రామిక విప్లవం నుండి ఆధునిక కార్మిక వర్గం ఉద్భవించిందని కొత్త యాంత్రికరణ విష్కరణలతో పోటీ పడలేక పనిగంటలను తగ్గించాలని కార్మిక వర్గం పోరాడిందని మే ఒకటి 1886న అమెరికాలోని చికాగో లో 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు నిరసనలు, ఆందోళనలు చేపట్టారని పెట్టుబడిదారి వర్గం ఈ శాంతియుత ప్రదర్శనలపై కాల్పులు జరిపిందని కార్మికులు తూటాలకు బలయ్యారని తిరుగుబాటు నాయకులను ఉరితీసారని కేసులు పెట్టి తీవ్ర అణిచివేతకు పాల్పడ్డారని జైలు శిక్షలు విధించారు. ఈ కార్మికుల బలిదానాల రక్త దర్పణులతో మే డే చరిత్ర నిలిచిపోయిందని అన్నారు. ప్రతి సంవత్సరం మే 1న కార్మిక వర్గం మే డేను అన్ని ప్రాంతాల్లో ఘనంగా జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు చిందం రాజమౌళి, వేముల నరసయ్య, జన్నారం మండల కార్యవర్గ సభ్యుడు మల్లేష్ గౌడ్, పాల్గోన్నారు.

హంస కలం వార్త
HAMSA KALAM VARTA
శుక్రవారం 01-05-2026

# నిర్జలీకరణ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..
# వెంటనే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి..






చాలా సార్లు మనం తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపము. దీనివల్ల శరీరం నిర్జలీకరణ సమస్య బారిన పడుతుంది. ఈ సమయంలో తలతిరుగడం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ఎక్కువగా శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు జరుగుతుంది. కనుక శరీరంలో నిర్జలీకరణ సమస్య రాకుండా ఉండటానికి పొరపాటున కూడా కొన్ని రకాల ఆహార పదార్థాలను తినొద్దు. ఎందకంటే కొన్నిరకాల ఆహార పదార్థాలను ఎందుకు తినొద్దో తెలుసుకుందాం. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ క్రైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ క్రైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.

వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది. చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది.



కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి. బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి.

## ఈ తప్పులు చేస్తున్నారా..? అయితే, మీ ఎముకలు గుల్లయినట్లే.. ఇక ముమ్ముందు కష్టమే..

ఎముకలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు, అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. చిన్న చిన్న అలవాట్లు మీ ఎముకలను బలహీనంగా మారుస్తాయి.. దీంతోపాటు పలు సమస్యలు కూడా వస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఎముకలు బలహీనంగా మారితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? మీ ఎముకలను ఎలా బలంగా ఉంచుకోవాలి..? అనే విషయాలను తెలుసుకోండి.. ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి.. అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఆరోగ్యంగా ఉంచుతాయి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటువంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం %-% తప్పులను నివారించడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం. ఎముకలు బలహీనపడటానికి అనేక కారణాలు ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు..

### ఎముకలు బలహీనంగా మారడానికి కారణాలేమిటి?

సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఆంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు. కాల్షియం విటమిన్ డి లోపం ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది. జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలలో జంక్ ఫుడ్ పట్ల క్రేజ్ బాగా పెరిగింది. శీతల పానీయాలలో ఫాస్పోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం లోపానికి కారణమవుతుంది. దీనితో పాటు, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా ఎముకలకు శత్రువులుగా మారుతాయి. శారీరక శ్రమ లేకపోవడం ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ పులీన్ కుమార్ వివరిస్తూ.. రోజంతా కూర్చునే లేదా చాలా తక్కువగా కదిలే వ్యక్తుల ఎముకలు ప్రభావితమవుతాయి. వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. సోమరి జీవితాన్ని గడిపే వ్యక్తులకు ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం మద్యపాన వ్యసనం ధూమపానం మద్యం సేవించడం ఊపిరితిత్తులు, కాలేయానికి మాత్రమే కాకుండా, ఎముకలకు కూడా ప్రమాదకరం. ధూమపానం ఎముక కణాలను బలహీనపరుస్తుంది. ఎముక సాంద్రతను తగ్గిస్తుంది. మరోవైపు,



మద్యం శరీరంలోని పోషకాల శోషణను ప్రభావితం చేస్తుంది. వయస్సు హార్మోన్లలో మార్పులు స్త్రీలలో రుతువిరతి తర్వాత ఎముక బలహీనత ఒక సాధారణ సమస్య. వయస్సు పెరిగే కొద్దీ శరీరంలో హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి. దీని వలన ఎముకల సాంద్రత తగ్గుతుంది. పురుషులలో కూడా, వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఎముకలు బలహీనపడటం లక్షణాలు ఏమిటి? ఎటువంటి కారణం లేకుండా కీళ్లలో నొప్పి, వీపు లేదా నడుములో నిరంతరం నొప్పి, ఎత్తు క్రమంగా తగ్గడం, చిన్న గాయాలలో కూడా ఎముకలు విరగడం, త్వరగా అలసిపోయినట్లు అనిపించడం, శరీరం వంగిపోయినట్లు అనిపించడం వంటివి ఉంటాయని డాక్టర్ ఆంచల్ ఉప్పల్ తెలిపారు.. ఎముకలను బలోపేతం చేయడానికి మార్గాలు ప్రతిరోజూ కనీసం 15-20 నిమిషాలు ఎండలో కూర్చోండి. కాల్షియం విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి రోజులో కొద్దిసేపు నడవండి లేదా తేలికపాటి వ్యాయామం చేయండి. ధూమపానం మద్యం నుండి దూరంగా ఉండండి మీ వైద్యుడు సూచించిన విధంగా ఎముక సాంద్రత పరీక్షలను క్రమానుగతంగా చేయించుకోండి.

# నల్లగా ఉన్నాయని తీసిపారేయకండి..
# సర్వరోగ నివారిణి.. లాభాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వంటగదిలో మన ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఔషధ సుగంధ ద్రవ్యాలు దాగి ఉన్నాయి.. అలాంటి ఒక ఔషధ నిధి పిప్పలి (పిప్పళు ్ల).. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను నివారించడంలో ప్రయోజనకరంగా ఉండే అద్భుతమైన ఆయుర్వేద ఔషధం అని నిపుణులు చెబుతున్నారు. పిప్పలి.. దీన్ని మనం తెలుగులో పిప్పళ్లు అని కూడా పిలుస్తాం.. ఇంకా పిప్పళ్లని ఆంగ్లంలో లాంగ్ పెప్పర్ అంటారు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. దీనికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నందున, ఇది నొప్పి నివారిణిగా పనిచేస్తుంది.. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. పిప్పళ్లను చరక సంహితలో ఒక ముఖ్యమైన ఔషధంగా వర్ణించారు.. దీనిని అనేక వ్యాధులలో ఉపయోగిస్తారు.

### పిప్పలి ప్రయోజనాలు

పిప్పళ్లు దగ్గు, శ్వాసకోశ వ్యాధులు, జీర్ణ సంబంధిత సమస్యలకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి.. సుశ్రుత సంహితలో, దీనిని దహన్ ఉపకర్ణ అని పిలుస్తారు.. అంటే చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడే ఔషధం. వాస్తవానికి, ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. మొటిమలు, మొటిమలు, దురద వంటి సమస్యలను తొలగిస్తుంది.

### సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు

ఆయుర్వేదం ప్రకారం.. పిప్పళ్లు.. పైపెరేసి కుటుంబానికి చెందిన పుష్పించే తీగ, దీని పండ్ల కోసం పెంచుతారు. దీనిని సాధారణంగా ఎండబెట్టి సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు. పొడవాటి మిరియాలు దాని దగ్గరి బంధువు పైపర్ నిగ్రమ్ కంటే రుచిగా ఉంటాయి.. కానీ తియ్యగా.. తక్కువ ఘాటుగా ఉంటాయి.. ఇది మనకు నలుపు, ఆకుపచ్చ, తెలుపు మిరియాలను ఇస్తుంది. ఇది జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది.. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.


### గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలి..

దీనిని రోగనిరోధక శక్తిని పెంచేది అని కూడా అంటారు. ఇది జీర్ణవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థను నియంత్రణలో ఉంచుతుంది. దీని స్వభావం వేడిగా ఉంటుంది.. అందుకే గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఆయుర్వేదం ప్రకారం, పిప్పలి ఉబ్బసం, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం శ్లేష్మం తొలగించడంలో సహాయపడుతుంది.

### ఎలా తినాలి?

పిప్పలి జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది.. మూత్ర వ్యాధులను కూడా నయం చేస్తుంది. సాధారణంగా, దీనిని చాలా వంటకాల్లో ఉపయోగిస్తారు. 1/4 నుంచి 1/2 టీస్పూన్ తేనె లేదా వేడి నీటితో తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.. అయితే.. దగ్గు జలుబు సమయంలో మింగడంలో ఇబ్బంది ఉంటే, నీటిలో వేసి మరిగించి త్రాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. ఇది కూడా సాధ్యం కాకపోతే, వైద్యుడి సలహా మేరకు, మీరు దానిని క్యాప్సూల్ టాబ్లెట్ రూపంలో ఉపయోగించవచ్చు.

## మీరు సూపరండి బాబూ.. 40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు.. ఎలానో తెలుసా..

40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు. లండన్ చెందిన ఆ డాక్టర్ మూడు కీలక సప్లిమెంట్ల సీక్రెట్‌ను రివీల్ చేసి హాట్‌టాపిక్ అయ్యారు. ఇంతకీ.. ఎవరా డాక్టర్?... కుర్రాడిలా మారిపోయేలా చేసిన ఆ మూడు కీలక సప్లిమెంట్లు ఏంటి?... డాక్టర్ ఏం చెప్పారు.. ఈ వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. సాధారణంగా 41 ఏళ్లు వచ్చేసరికి చాలామంది మధ్య వయస్సుతో అలసటకు గురవుతుంటారు. కానీ.. ఇదిగో ఈ ఫొటోలోని మహమ్మద్ ఇనాయత్ అనే లండన్‌కు చెందిన ఓ ప్రైమరీ కేర్ డాక్టర్ మాత్రం అలాంటి అంచనాలను తారుమారు చేశారు. ప్రత్యేకమైన ఆహారం తీసుకుంటూ తన వయస్సును 24 ఏళ్లుగా మార్చుకుని ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు. అతని ఒరిజినల్ ఏజ్ 41 ఏళ్లు కాగా.. దానిని 17 ఏళ్లు తగ్గించుకుని యంగ్ డైనమిక్‌గా ప్రచారంలోకి వచ్చారు. అయితే.. ఈ మార్పులకు కారణం మాత్రం తాను తీసుకునే ఆహారమేనంటూ ఫుడ్ సీక్రెట్‌ను రివీల్ చేశారు డాక్టర్ ఇనాయత్. కేవలం ఫుడ్‌తోపాటు.. రోజువారీ ఆరోగ్య పర్యవేక్షణ, వ్యక్తిగత జీవనశైలిలోనే మార్పులు చేసుకున్నట్లు తెలిపారు. డాక్టర్ ఇనాయత్ తన శరీరాన్ని ఏడేళ్లుగా ఒక డేటా ల్యాబ్‌గా మార్చుకున్నారు. ప్రత్యేక ఆహారం తీసుకోవడంతోపాటు.. నిద్రపోవడం, మేల్కోవడం లాంటి రోజువారీ కార్యకలాపాల కోసం ప్రత్యేక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించారు. తరచూ వివిధ రకాల టెస్టులు చేయించుకుంటూ లైఫ్‌ను ట్రాక్ చేసుకుంటూ వచ్చారు. ప్రధానంగా.. ఫోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్, మెగ్నీషియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లను రోజువారీగా వాడినట్లు మహమ్మద్ ఇనాయత్ తెలిపారు. ఆయా సప్లిమెంట్లు ఎందుకు వాడాల్సి వచ్చిందో కూడా వివరించారు. తనకు మిథైలేషన్ జన్యులోపం కారణంగా ఫోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్ వాడినట్లు చెప్పారు. వీటి వినియోగంతో మానసిక స్థితి మెరుగుపడి.. మెదడు ఆరోగ్యం పనిచేస్తుందన్నారు డాక్టర్ ఇనాయత్. అలాగే.. కండరాల నొప్పి.. నిద్రలేమికి విరుగుడుగా మెగ్నీషియం తీసుకున్నట్లు తెలిపారు. ఇక.. గుండెను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు గాను ఒమేగా-3ని వినియోగించినట్లు తెలిపారు. మొత్తంగా.. ప్రత్యేక సప్లిమెంట్ల ద్వారా 17ఏళ్ల ఏజ్‌ను తగ్గించుకున్న లండన్ డాక్టర్ ఇనాయత్ నేచర్ ఏజింగ్ అధ్యయనం ఆసక్తి రేపుతోంది. ఇనాయత్ లండన్‌లోని లాంగ్వేజ్ క్లినిక్ వ్యవస్థాపకుడుగా.. అలాగే.. ప్రాథమిక సంరక్షణ వైద్యుడిగా.. సేవలందిస్తున్నారు.

## చేప గుడ్లు తింటున్నారా..?
## అయితే, మీ శరీరంలో జరిగేది ఇదే..!



నాన్ వెజ్ ప్రియులు చికెన్, మటన్‌తో పాటు చేపలు కూడా ఎక్కువగా తింటూ ఉంటారు. అలాగే, చేపలతో పాటు వాటి గుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. కానీ, చేప గుడ్లను తరచూ తినటం వల్ల శరీరంలో కలిగే మార్పులు, ఆరోగ్య ప్రయోజనాలేంటో ఎప్పుడైనా ఆలోచించారా..? పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ చేప గుడ్లలో ప్రధానంగా మెగ్నీషియం, ఫాస్ఫరస్, విటమిన్ డి, కాల్షియం ఉంటాయి. చేప గుడ్లు తినే అలవాటు కూడా చాలామందిలో ఉంటుంది. ఈ గుడ్లలో పోషకాలు ఉంటాయి. పొటాషియం కలిగి ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. అయితే లోబీపీతో బాధపడేవారు తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుండె ఆరోగ్యానికి కూడా చేప గుడ్లు ఎంతో ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. తరచూ చేప గుడ్లు తినటం వల్ల గుండె ప్రమాదాలు దరి చేరకుండా తప్పిస్తాయి. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ మెదడు పనితీరును మెరుగు చేస్తుంది. అంతేకాదు చేప గుడ్ల వల్ల కంటి ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. చేప గుడ్లలోశరీరానికి అవసరమైన న్యూట్రిషన్లు, బి 12, డి, ఎ తదితర విటమిన్లు, మినరల్స్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. మతిమరపు సమస్య ఉన్నవారు, అల్జీమర్స్ పేషెంట్లు కూడా క్రమం తప్పకుండా చేప గుడ్లను తినటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. చేప గుడ్లలో లభించే విటమిన్ ఏ కంటి చూపు మెరుగుపరచడంలో సాయపడుతుంది. చేపలు, వాటి గుడ్లు తినటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి రక్తం శుద్ధి చేస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి చేపగుడ్లు బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. రెగ్యులర్‌గా చేప గుడ్లు తింటే బీపీ సమస్య తగ్గుతుంది. చేప గుడ్లలో ఉండే విటమిన్ డి తో ఎముకలు, దంతాలను దృఢంగా మారతాయి. చేప గుడ్లు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. వీటితో చర్మానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. వృద్ధాప్యాన్ని దూరం చేస్తుంది. శరీరానికి అవసరమైన పాళ్లలో అయోడిన్ ఉంటుంది. హార్మోన్ బ్యాలెన్స్‌కి, జీర్ణక్రియకు ఇది ఉపయోగపడుతుంది. కండరాల ఎదుగుదలకు చేపగుడ్లు ఉపయోగపడతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది ఈ కూరగాయ బెస్ట్ ఇమ్యూనిటీ బూస్టర్.. తరచూ తింటే ఇలాంటి సమస్యలన్నీ తరచూ కలలో పాములు కనిపిస్తున్నాయా..? ఏం జరుగుతుందో తెలిస్తే.. తమషా కాదు..! సర్వ రోగాలకు దివ్యౌషధం ఈ ఆకు.. ప్రయోజనాలు తెలిస్తే.. మరో హనీమూన్ జంట మిస్సింగ్..13 రోజులైనా దొరకని ఆచూకీ.ఏం జరిగిందంటే ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

## ఈ వస్తువులు అప్పుగా అయినా సరే.. ఉచితంగా అయినా సరే అస్సలు తీసుకోకూడదు..! ఎందుకో తెలుసా..?



వాస్తు శాస్త్రం ప్రకారం.. కొన్ని వస్తువులను ఉచితంగా లేదా అప్పుగా తీసుకుంటే ఇంట్లో నెగెటివ్ శక్తి నిండిపోతుంది. ఇది మనకు తెలియకుండానే డబ్బు సమస్యలు, అనారోగ్యం, కుటుంబ కలహాలు వంటివి తెస్తుందని నమ్మకం. ఈ ఆచారాలు చాలా కాలం నుంచి ఉన్నా వాటి వెనుక ఉన్న అర్థం తెలుసుకోవడం చాలా ముఖ్యం. శాస్త్రం ప్రకారం ఉప్పు శని గ్రహానికి గుర్తు. దాన్ని ఇతరుల నుంచి ఉచితంగా తీసుకుంటే శని దోషం వస్తుందని నమ్ముతారు. ఇది ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు తెచ్చే అవకాశం ఉంది. అందుకే ఉప్పును ఎప్పుడూ ఉచితంగా తీసుకోకుండా కొనుగోలు చేయాలి. ఇతరులకూ ఉచితంగా ఇవ్వకుండా జాగ్రత్త పడాలి. కొంతమంది బంధువులు, స్నేహితులు డబ్బుల పర్సును బహుమతిగా ఇస్తారు. కానీ వాస్తు నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇతరులు ఇచ్చిన పర్సును వాడటం వల్ల డబ్బు విషయంలో ఇబ్బందులు రావచ్చు. ముఖ్యంగా కుటుంబ సభ్యులు కాకుండా ఇతరులు ఇచ్చిన పర్సులను వాడటం వల్ల ఆదాయంలో స్థిరత్వం ఉండకపోవచ్చు. ఇతరులు ఉపయోగించిన హ్యాండ్ కర్చీఫ్ లు తిరిగి తీసుకోవడం మంచిది కాదు. వాస్తు నియమాల ప్రకారం ఇవి మన ఇంటికి, మనశ్శాంతికి చెడు చేస్తాయి. ఇలా చేయడం వల్ల కుటుంబ సభ్యుల మధ్య గొడవలు, అపార్థాలు ఏర్పడే అవకాశం ఉంది. ఎవరైనా వాడిన గడియారాన్ని తీసుకుని వాడటం వల్ల వారి కాలచక్రం కూడా మనపై ప్రభావం చూపుతుందని నమ్మకం. ముఖ్యంగా ఆ గడియారం వాడినవారు గతంలో ఇబ్బందుల్లో ఉంటే.. వాటి చెడు ప్రభావం మనకూ వస్తుందని వాస్తు చెబుతోంది. అందుకే ఉపయోగించిన గడియారాలను తీసుకోవడం మానుకోవాలి. ఇంట్లో వాడే అగ్గిపెట్టెలు, లైటర్లు వంటి వాటిని ఇతరుల నుంచి ఉచితంగా తీసుకోవడం వల్ల కుటుంబంలోని శాంతి దెబ్బతినే అవకాశం ఉంది. వాస్తు ప్రకారం దీని వల్ల మన ఇంట్లో గొడవలు, వాదనలు, భావోద్వేగ సమస్యలు పెరుగుతాయని చెబుతారు. ఇది రాహు గ్రహ దోషాన్ని కూడా ప్రభావితం చేస్తుందని నమ్మకం ఉంది.